232

III

Total No. of Questions – 21
Total No. of Printed Pages – 2

Regd. No.

Part – III

# ZOOLOGY, Paper-II

(Telugu Version)

*Time : 3 Hours ]* *[ Max. Marks : 60*

గమనిక : ఈ క్రింద సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – 'A' లోని అన్ని ప్రశ్నలకు, విభాగం – 'B' లోని ఆరు ప్రశ్నలకు, విభాగం – 'C' లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(2) విభాగము – 'A' లోని ప్రశ్నల సంఖ్య **1** నుండి **10** వరకు "అతి స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **5** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ఈ ప్రశ్నలన్నింటికి తప్పనిసరిగా ఒకేచోట అదే వరుసలో సమాధానములు వ్రాయవలెను.

(3) విభాగము – 'B' లోని ప్రశ్నల సంఖ్య **11** నుండి **18** వరకు "స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **20** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు.

(4) విభాగము – 'C' లోని ప్రశ్నల సంఖ్య **19** నుండి **21** వరకు "దీర్ఘ" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము **60** పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

(5) విభాగము – 'B' మరియు విభాగము – 'C' ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

విభాగము – A $10 \times 2 = 20$

సూచన : ఈ క్రింది అన్ని ప్రశ్నలకు 5 పంక్తులలో సమాధానములు వ్రాయండి.

1. మానవుడి లోని వివిధ రకాల లాలాజల గ్రంథులను పేర్కొని అవి నోటిలో ఏ ప్రాంతాల్లో ఉన్నాయో తెలపండి.
2. హార్దిక వలయం, హార్దిక వెలవరింతను నిర్వచించండి.
3. రెండు కపాల సూదనాల పేర్లు తెలిపి, అవి ఉండే ప్రదేశాలను పేర్కొనండి.

4. ఆర్బోర్‌విటే గురించి మీరు తెలుసుకొన్న దేమిటి ?

5. డయాబెటిస్ ఇన్‌సిపిడస్, డయాబెటిస్ మెల్లిటస్‌ల మధ్యగల భేదాన్ని వివరించండి.

6. ఏవైనా నాలుగు ఏక కేంద్రక ఫాగోసైట్‌ల (బక్షక కణాల) పేర్లు రాయండి.

7. అండోత్సర్గం తరువాత పగిలిన పుటికలో సంచితమై ఉన్న పసుపు కణాల ముద్దను ఏమంటారు ? అది స్రవించే హార్మోన్ ఏది ? దాని విధి ఏమిటి ?

8. ఉల్బద్రవ పరీక్ష (ఆమ్నియోసెంటిసిస్) అంటే ఏమిటి ? ఉల్బద్రవ పరీక్ష ద్వారా కనుక్కొనే రెండు అపక్రమాల పేర్లను పేర్కొనండి.

9. ఎపికల్చర్ అంటే ఏమిటి ?

10. గార్డియన్ ఏంజెల్ ఆఫ్ సెల్ జీనోమ్ అని దేన్ని సాధారణంగా పిలుస్తారు ?

## విభాగము – B

**6 × 4 = 24**

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు **20** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. దంతం నిలువుకోత పటం గీసి, భాగాలు గుర్తించండి.

12. శ్వాస వ్యవస్థ రుగ్మతలను వివరించండి.

13. మానవుడి పర్శుకలపై లఘుటీక రాయండి.

14. B కణాల గురించి లఘుటీక రాయండి.

15. మానవులలో లింగ నిర్ధారణ ఏ విధంగా జరుగుతుంది ?

16. (a) జీవ జన్యు సిద్ధాంతాన్ని (పునరావృత సిద్ధాంతాన్ని) నిర్వచించి, దానికి ఒక ఉదాహరణను పేర్కొనండి.
    (b) అటావిజమ్‌ను ఉదాహరణతో నిర్వచించండి.

17. నియో డార్వినిజం గురించి లఘుటీక వ్రాయండి.

18. ఏవియన్ ఫ్లూ గురించి సంక్షిప్తంగా చర్చించండి.

## విభాగము – C

**2 × 8 = 16**

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానములను **60** పంక్తులలో వ్రాయుము.

19. మూత్రం ఏర్పడే విధానాన్ని వివరించండి.

20. పటం సహాయంతో మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థను వివరించండి.

21. బహుళయుగ్మ వికల్పాలు అంటే ఏమిటి ? వీటి అనువంశికతను ABO రక్త గ్రూపుల ఆధారంగా వివరించండి.

---